క్లుప్తంగా

వీహెచ్‌పీ, హిందూ వాహిని ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని కార్యకర్తలు

భువనగిరి : పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపానికి చెందిన ఖాళీ స్థలాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానిక కౌన్సిలర్ ప్రతిపాదించడాన్ని వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ ప్రజలకు టీటీడీ కల్యాణ మండపం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కారదర్శి తోట భానుప్రసాద్, హిందూ వాహని రాష్ట్ర నాయకుడు గీస అనంద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపడం పిరికిపంద చర్య

తుర్కపల్లి: కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపడం పిరికిపంద చర్య అని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న అదరణ చూసి ఓర్వలేకనే ఇటువంటి చర్యలకు పాలుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మోతీరాం తండ సర్పంచ్ బిచ్చునాయక్, తలారి ఆశోక్, రాజేశ్‌నాయక్, కోట సురేశ్, ఆకుల సతీష్, బాలక్రిష్ణ, మహేశ్‌నాయక్, నరేశ్‌నాయక్, నగేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేతి కర్రలు అందజేత

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని వృద్ధులకు ఆరుట్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుశీలాదేవి మంగళవారం చేతి కర్రలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురం నర్మద, ఎంపీటీసీ జ్యోతిలక్ష్మి, బీస కృష్ణంరాజుగౌడ్, బైరపాక స్వామి, ఎర్ర మల్లేష్, పన్నాల నవీన్‌రెడ్డి, బండి సాయికుమార్, భాను తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

చౌటుప్పల్ : మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుర్వి లింగస్వామి, పేరెపల్లి స్వామి, శేఖర్, శ్రీనివాస్, లింగయ్య, లింగస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

వలిగొండ : మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ రెడ్డి ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందాడు. న మంగళవారం ఆయన స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, సోమిరెడ్డి, రాములు, స్వామి, ఆవుల రామూర్తి, దేప వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

మోత్కూరు : మోత్కూరు రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు లక్ష్మయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, వెంకన్న, చరణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఎస్.తేజస్విని, ఎం.రూప ఎంబీబీఎస్ సీటు సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వారిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. గత సంవత్సరం పదవ తరగతిలో 9.2 జీపీఏ సాధించిన ఎస్.సంతోష, ఎస్.నరేష్‌కు రూ.2 వేల చొప్పున రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆకవరం వల్లబాయ్ అందజేశారు. మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ స్మార్ట్ టీవీని బహూకరిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారిస్తున్న పలువురు దాతలను మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఎస్ఎంసీ చైర్మన్ కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్టేజీ నిర్మాణం కోసం పొట్టబత్తిని ఉపేందర్, ఎంపీటీసీ 25వేలు, 1988-89 బ్యాచ్ విద్యార్థులు 20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, వెంకటేశం, మాజీ సర్పంచ్‌లు గడ్డం నర్సింహ, మాచర్ల కృష్ణ, జయశంకర్ పాల్గొన్నారు.

చాడలో ఉచిత వైద్య శిబిరం

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో కేర్ ఆస్పత్రిలో సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ మల్ల ఎట్టమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల ఎట్టమ్మ, డాక్టర్ స్వామి, ఉపసర్పంచ్ మహేందర్‌రెడ్డి, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని మోతీరాంతండా వాసులకు ఆర్‌వీఎం ఆస్పత్రి సౌజన్యంతో మంగళవారం సర్పంచ్ బిచ్చునాయక్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్, రాజేశ్‌నాయక్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, వివిధ సంఘాల కార్యాలయాలు, విద్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపై..


మోత్కూరు: భరతమాత వేషధారణలో చిన్నారి


భువనగిరి : జెండా ఎగురవేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు


భువనగిరి : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..


భువనగిరి : జెండా ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి


బీబీనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


ఆత్మకూరు(ఎం) : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


భువనగిరిటౌన్ : సీపీఎం కార్యాలయంలో..


వలిగొండ : జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


రాజాపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..


సంస్థాన్ నారాయణపురం : ఎంపీడీఓ కార్యాలయంలో..


బొమ్మలరామారం : జెండాకు సెల్యూట్ చేస్తున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి శివం ఉపాధ్యాయ


తుర్కపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


అడ్డగూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో..


గుండాల : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


చౌటుప్పల్ : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకట్‌రెడ్డి


ఆలేరు : జెండా ఎగురవేస్తున్న సిల్క్ చేనేత సహకార సంఘం నాయకులు


ఆలేరు : జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ఇద్రీస్


యాదగిరిగుట్ట : పీఏసీఎస్ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వీరాభాయి


చౌటుప్పల్ : కృష్ణవేణి స్కూల్‌లో సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు


భూదాన్‌పోచంపల్లి : వివిధ వేషధారణలో శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు


చౌటుప్పల్ : మహాత్మాగాంధీ వేషధారణలో ట్రినిటీ స్కూల్ విద్యార్థులు


మోటకొండూర్ : విద్యార్థుల నృత్య ప్రదర్శన

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన బొల్లెపల్లి నవీన్‌కుమార్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగాదయ్యాల జయమ్మకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, ఎంపీటీసీ కల్పన, ఉప సర్పంచ్ మైలారం వెంకటేశం, పాల సంఘం చైర్మన్ ఎదునూరి నరేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కందుకూరి నర్సింహ, యేషగోని యాదయ్య, భీమగారి నర్సమ్మ కుటుంబాలకు పైళ్ల ఫౌండేషన్ సహకారంతో రూ.5వేల చొప్పున సర్పంచ్ పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, నాయకులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, గొంగిడి వెంకటేశ్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, పోచయ్య, గుర్రం బాల్‌రెడ్డి, లింగాల మధు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రెస్ క్లబ్ సభ్యుడు ముశం శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ప్రెస్ క్లబ్ సభ్యులు రూ.30 వేలు సమకూర్చి మంగళవారం శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.ఎన్.చారి, ప్రదీప్‌శర్మ, నర్సిరెడ్డి, జహంగీర్, నర్సింగరావు, సోంబాబుగౌడ్, శ్రీనివాస్‌చారి, వెంకన్న, పాల్గొన్నారు.


భువనగిరి : ఆర్థికసాయం అందజేస్తున్న శివరాజ్ గౌడ్

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి యాదగిరి మంగళవారం మృతిచెందాడు. మంగళవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోషరమేష్, మంజుల, జ్యోతి, మాధవి, సుమన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు

బొమ్మలరామారం : కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మైలారం, మేడిపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తోడు దొంగలే అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మోకు మధు సూధన్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, మర్రి ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, శ్రీహరి నాయక్, ఈశ్వర్, జూపల్లి శ్రీకాంత్, నందరాజ్, శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, గిరి, బుడుమ మల్లేష్, శ్రీశైలం, సంజీవ రెడ్డి, రమేష్, రాములు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరినవారితో బీర్ల అయిలయ్య

యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా సత్యం యాదవ్

యాదగిరిగుట్ట: పట్టణంలో అఖిల భారత యాదవ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన చుక్కల సత్యం యాదవ్‌ను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుండెబోయిన అయోధ్య యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్‌లు నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదవులను చైతన్యం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలమల్లేష్, రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు, కార్యదర్శి శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ రవీందర్, జంగా శ్రీను, మల్లిఖార్జున్, గుండెబోయిన వెంకటేష్, మెరుగు బాలకృష్ణ, డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

వలిగొండ: మండలంలోని టేకులసోమారం వద్ద గుంతలమయంగా మారిన రోడ్డుకు గ్రామానికి చెందిన యువకులు మంగళవారం మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో పడమటి నవీన్ రెడ్డి,మహేందర్,నరేందర్ రెడ్డి, కొడితల వంశీ, గణేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, ధనుష్, దుర్గ ప్రసాద్, జక్క సాయి పాల్గొన్నారు.

గూడూరు సత్తి రెడ్డికి నివాళి

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన గూడూరు సత్తిరెడ్డి వర్ధంతిని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వామి, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, చేరాక శ్రీశైలం రెడ్డి, తుర్కపెల్లి సురేందర్, కూర శ్రీనివాస్, కల్కురి రాంచంద్రమ్, ముత్యాలు, కవిడే సురేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు మగ్గాల పంపిణీ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఇక్కత్ హ్యాండ్లూమ్ క్లస్టర్‌లో పని చేస్తున్న చేనేత కార్మికులకు మంజూరైన మగ్గాలను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కత్ హ్యాండ్లూమ్ వస్త్రాలకు ఎంతో పేరు ఉందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా చేనేత వస్త్రాలను తయారు చేసి తగిన ఆదాయాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ బి.కళ్యాణ్‌చక్రవర్తి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌నబీ, క్లస్టర్ అధ్యక్షులు మంచె గోవర్ధన్, సొసైటీ అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

భువనగిరిటౌన్ : కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాటి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ఈ దేశాన్ని రక్షించుకుందాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం అనే నినాదంతో జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద , పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, ప్రజా సంఘాల నాయకులు బోడ హనుమంతు, బందెల ఎల్లయ్య, బొల్లెపల్లి స్వామి, రవి పాల్గొన్నారు.

ఘనంగా కాసోజు శ్రీకాంతాచారి జయంతి


శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : మోత్కూరులో కాసోజు శ్రీకాంత్ చారి జయంతిని మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌చారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాబీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నిలిగొండ మత్స్యగిరి, నూనె రమేష్, పురుగుల రవి, ఏర్పుల అనంతయ్య, పురుగుల మారయ్య, బోడ రవి, పురుగుల సోమన్న, నరేష్, బాలయ్య, అంజయ్య, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వార్డు కమిటీల ఎన్నిక

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని 07, 08 వార్డుల కాంగ్రెస్ కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 7వ వార్డు అధ్యక్షుడిగా లందగిరి యాదయ్య, 8వ వార్డు అధ్యక్షుడిగా బొలమోని చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, నాయకులు బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, లందగిరి భీమయ్య, పాశం కృష్ణ, పందుల రాజేష్, మాదగోని శేఖర్, వెలుగు రాంబాబు, కృష్ణ, వసీం, భీమయ్య, లక్ష్మయ్య, యాదిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలు అందజేత

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం మై లైఫ్ మై విలేజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతేడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, వివేకానంద చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్, పాండరి, ప్రభాకర్ తేజ, ప్రవీణ్, శారద, గూడ మధుసూదన్, మహేష్, శేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మల్లేష్, అమర్, విప్లవ్ పాల్గొన్నారు. మండలంలోని రామారం ప్రాథమిక పాఠశాలలో జై బీమ్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరశురాములు, నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022- 23 సంవత్సరం పదవతరగతిలో ఉత్తమఫలితాలను సాధించిన విద్యార్థులకు మంగళవారం ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం నగదు ప్రోత్సాహకం అందజేశారు. పాఠశాల అభివృద్ధికి రూ. 20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

మండలంలోని పహిల్వాన్ పురంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన ఎలిమినేటి జంగారెడ్డి మంగళవారం రూ.10 వేల విరాళం అందజేశారు.

రామన్నపేట : గతేడాది పదవ తరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించిన కె.సాయిశ్రీ, 9.8జీపీఏ సాధించిన ఆర్.శృతిలతోపాటు మరో ఇద్దరు విద్యార్థులకు సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి రూ 21వేల నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. ఎన్నారంలో 100మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పేట్లను అందజేశారు. ఇంద్రపాలనగరంలో పదవతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సామాజిక కార్యకర్త రవ్వ అశోక్‌కుమార్ బహుమతులను అందజేశారు.

కంప్యూటర్ బహూకరణ

రామన్నపేట : మండలంలోని పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థి డాక్టర్ నాంపల్లి అజయ్‌కుమార్ మంగళవారం కంప్యూటర్, ప్రింటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడమంచి సంధ్య, ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, ప్రధానోపాధ్యాయురాలు మంగ, ఉపాధ్యాయులు రఘుమారెడ్డి, శిరీష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలకలు, వాటర్ బాటిళ్ల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయినగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు, వాటర్ బాటిళ్లను కాలనీవాసి పల్లపు సమ్మయ్య అందజేశారు. పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి షీల మహేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఆకవరం వల్లబాయ్ రూ.1,110 నగదును అందజేశారు.